This Model Question Paper contains 8 pages.

**21T & 22T**

# SOCIAL STUDIES, Paper-I & II

**(Telugu Version)**

**Time : 3 Hours, 15 Minutes** **Maximum Marks : 100**

**సూచనలు :**

1. ఈ ప్రశ్నాపత్రంలో **4** విభాగాలు మరియు **33** ప్రశ్నలు ఉండును.
2. నాలుగవ విభాగంలోని ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపికకు అవకాశం కలదు.
3. **3** గం॥ **15** నిమిషాలలో **15** నిమిషములు ప్రశ్నాపత్రమును చదువుటకై కేటాయించబడినది.
4. అన్ని సమాధానములు మీ కివ్వబడిన సమాధాన పత్రములోనే రాయవలెను.
5. అన్ని సమాధానములు స్పష్టంగాను శుభ్రంగాను వ్రాయవలెను.

---

**విభాగము – I** **12 × 1 = 12**

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **1** మార్కు.

**1.** 'డూన్' లు అని వేటిని పిలుస్తారు?

**2.** కాల్ సెంటర్ ఉద్యోగి : సేవారంగం : : చేపలు పట్టేవ్యక్తి : ...........?.............

**3.** A.G.W. ని విస్తరించండి.

**4.** లింగనిష్పత్తి అనగానేమి?

5. పురుషులలో, స్త్రీలలో వలసపోవడానికి గల ప్రధాన అత్యంత సాధారణ (most common) కారణాలను తెలపండి.

6. ''మేం మునిగి పోతాం కానీ ఇక్కడి నుంచి కదలం!'' ఈ మాటలు ఎవరు, ఎవరికి రాశారు?

7. రష్యా దేశపు చిట్టచివరి జార్ పేరును తెలపండి ?

8. 'ఏజెంట్ ఆరెంజ్' ను ఈ క్రింది వానిలో ఒక దానితో జత పరుచుము.

   a) మొక్కలను చంపే విషము

   b) నిశ్శబ్ద వసంతం

   c) చిప్కో ఉద్యమం

9. జవహర్‌లాల్ నెహ్రూ తరువాత ప్రధానిగా వచ్చినది ఎవరు?

10. ఈ క్రింద నీయబడిన లోగో ఏ అంతర్జాతీయ సంస్థకు చెందినది?



**11.** క్రింది సమాచారాన్ని బార్‌గ్రాఫ్‌లో చూపండి.

**1952 ఎన్నికలలో స్థానాలు**

| | |
|---|---|
| భారత జాతీయ కాంగ్రెస్ | 364 |
| పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ | 38 |

**12.** ఈ క్రింది వాటిని పశ్చిమం నుండి తూర్పుకు అమర్చండి.

ఆస్ట్రియా, జపాన్, ఇండియా, చైనా

**విభాగము – II** **8 × 2 = 16**

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

**13.** నివాస ప్రాంతాలను దృష్టి యందుంచుకుని 'ప్రదేశం' అంటే ఏమిటో చెప్పండి.

**14.** భారతదేశంలో చిన్న రైతుల స్థితిగతులపై వ్యాఖ్యానించండి.

**15.** క్రింది సమాచారం ఆధారంగా మీ పరిశీలనలను తెలపండి.

**వివిధ రంగాలలో ఉపాధి**

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమలు | సేవలు |
|---|---|---|---|
| 1972–73 | 74% | 11% | 15% |
| 2009–10 | 53% | 22% | 25% |

**16.** ఇచ్చిన పటమును పరిశీలించుము.



**ప్రశ్న :** వలస జరుగుతున్న ఏవేని నాలుగు రాష్ట్రాల పేర్లు వ్రాయుము.

**17.** లోక్ అదాలత్ వలన ఏవేని రెండు ఉపయోగాలు రాయండి.

**18.** సంకీర్ణ ప్రభుత్వము అనగానేమి?

**19.** భారతదేశంలో ప్రస్తుతం గల రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్యను తెలపండి.

**20.** 'మైరా పైబీ' ఉద్యమాన్ని ప్రశంసించండి.

## విభాగము – III

**8 × 4 = 32**

**సూచనలు :**


1. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

**21.** పర్యావరణము యొక్క వనరుల సరఫరా విధి మరియు శుద్ధి చేయువిధిలను వివరించండి.

**22.** ప్రజలు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు ఎందుకు వలస వెళుతున్నారు ?

**23.** ఈ క్రింది గ్రాఫు ఆధారంగా మీ పరిశీలనలను తెలపండి.

**భారతదేశంలో ఫెర్టిలిటీ రేటు 1961 – 2011**




**24.** ప్రజాపంపిణీ వ్యవస్థ ఉపయోగాలను తెలపండి.

**25.** మొదటి, రెండవ ప్రపంచ యుద్ధములకు గల తక్షణ కారణములు ఏవి?

**26.** భారత దేశంలో మొదటి సాధారణ ఎన్నికల నిర్వహణలో ఎదురైన సమస్యలేవి?

**27.** ఇచ్చిన పటాన్ని పరిశీలించి, ప్రశ్నలకు జవాబులు ఇమ్ము.




i) ఎక్కువ ప్రాంతాన్ని ఆక్రమించుకున్న వారెవరు?

ii) పటంలో ఉన్న నది పేరు ఏమి?

**28.** 20 వ శతాబ్దాన్ని 'తీవ్ర సంచలనాల యుగము' అని పిలుస్తారు. ఎందువలన?

## విభాగము – IV

**5 × 8 = 40**

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **8** మార్కులు.
3. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు.

**29.** a) తూర్పు తీర మైదానము, పశ్చిమ తీర మైదానముల మధ్యగల భేదాలను తెలపండి.

**లేదా**


b) **భారత ప్రజాస్వామ్యానికి అత్యవసర పరిస్థితి ఏవిధంగా విఘాతం కలిగించింది ?**

**30.** a) భారతదేశం పై ప్రపంచీకరణ ప్రభావాన్ని వివరించండి.

**లేదా**


b) భారతదేశము, చైనాల మధ్యగల సంబంధాలను వివరించండి.

**31.** a) **ఈ క్రింద వృత్త చిత్రాలలోని సమాచారాన్ని పట్టికలో చూపండి మరియు మీ యొక్క పరిశీలనను వ్రాయండి.**




**లేదా**

b) ఈ క్రింది గ్రాఫును పరిశీలించి, ప్రశ్నలకు జవాబులిమ్ము.




i) 2013 వరకు ఎన్ని సవరణలు జరిగాయి?

ii) ఏ దశాబ్దాలలో అధిక సవరణలు జరిగాయి?

iii) రాజ్యాంగం ఏ సంవత్సరంలో అమలులోనికి వచ్చింది?

iv) గ్రాఫులో ఇవ్వబడిన వివరాలను ఒక పట్టిక రూపంలో చూపండి.

32. a) పట్టణీకరణలో పెరుగుదల ప్రజలకు ఆర్థిక వ్యవస్థకు గొప్ప అవకాశాలు తీసుకొనిరావటమే కాక సమస్యలకు కారణమవుతుంది – వ్యాఖ్యానించండి.

లేదా

b) ''యుద్ధం ఎల్లప్పుడూ వినాశకరమే'' – వ్యాఖ్యానించండి.

33. A) ఇవ్వబడిన భారత దేశపటములో ఈ క్రింది వాటిని గుర్తించుము.

a) i) వింధ్య శ్రేణులు ii) కృష్ణా నది

iii) సిక్కిం iv) థార్ ఎడారి

లేదా

b) i) ఆరావళీ శ్రేణులు ii) గోదావరి నది

iii) అండమాన్ మరియు నికోబార్ దీవులు iv) కర్కట రేఖ

B) ఇవ్వబడిన ప్రపంచ పటములో ఈ క్రింది వాటిని గుర్తించుము.

a) i) బంగాళాఖాతము ii) టర్కీ

iii) ఆస్ట్రేలియా iv) జర్మనీ

లేదా

b) i) హిందూ మహాసముద్రము ii) నైజీరియా

iii) వియత్నాం iv) ఫ్రాన్స్